నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
శుక్రవారం | జనవరి 24, 2025 | www.navatelangana.com

110 గ్రాముల గంజాయి సీజ్



- వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని దాస్‌నగర్ సమీపంలో పోలీసులను చూసి పరుగెడుతున్న వ్యక్తిని పట్టుకొని విచారించగా ఆయన వద్ద 110 గ్రాముల గంజాయి దొరికిందని సిఐ శ్రీనివాస్, ఎస్సై రాజశేఖర్ గురువారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని దాస్‌నగర్ వద్ద పెట్రోలింగ్ నిర్వహి స్తుండగా మెట్టు మల్ల శ్రీకాంత్ పోలీసులను చూసి పరుగెడుతుండగా వెంబడించి పట్టుకొని విచారిం చారు. ఆయన వద్ద 110 గ్రాముల గంజాయి దొరికింది. కాగా ఈయన నవీపేట్ మండలం కమలనగర్‌కు చెంది వ్యక్తి. గంజాయిని సీజ్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. శ్రీకాంత్ కొద్ది రోజుల నుంచి నాందేడ్ ఏరియా నుంచి గుర్తు తెలియని వ్యక్తులు నుంచి గంజాయి కొనుగోలు చేసి అధిక డబ్బులను సంపాదించాలనే ఉద్దేశ్యంతో నిజామాబాద్ పరిసర ప్రాంతాల గ్రామాల్లో అమ్ముతున్నాడు.

ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు సహకరించాలి



- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కలిసిన ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కలిసి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు సహకరించాలని తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల యాజమాన్యాలు గురువారం కలిసి కోరారు. షబ్బీర్ అలీ సానుకూలంగా స్పందించి వెంటనే రాష్ట్ర ట్రెజరీ సెక్రెటరీ వినోద్‌కు ఫోన్‌చేసి సమస్యను తెలుసుకొని నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులను వెంటనే విడుదల చేయాలని కోరారని తెలిపారు. షబ్బీర్ అలీకి తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని కళాశాలలు ధన్యవాదాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో గురువేందర్ రెడ్డి, బాలాజీ, దత్తు, సత్యం, విజయ్, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



పంట పొలంలో బోల్తాపడిన బస్సు

ప్రైవేట్ స్కూల్ బస్సు బోల్తా

- విద్యార్థులకు స్వల్ప గాయాలు..

నవతెలంగాణ-నవీపేట్

మండల కేంద్రంలోని సాహితీ ప్రైవేట్ స్కూల్ బస్సు బోల్తా పడిన ఘటన గురువారం చోటుచేసుకుంది. మండలంలోని కమలాపూర్ శివారు పంట పొలంలోకి ప్రమాదవశాత్తు బోల్తా పడడంతో విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. బస్సులో 30 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలుస్తోంది. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉదయం పొగమంచు.. మధ్యాహ్నం మండుటెండ



నవతెలంగాణ-పొతంగల్

మంజీరా పరివాహక ప్రాంతమైన పొతంగల్ మండలంలో ఉదయం పొగమంచు.. మధ్యాహ్నం ఎండ ఉంటోంది. ప్రస్తుతం ఈ పరిసర గ్రామాల్లో వరినాట్లు ముగిశాయి. సంక్రాంతి తరువాత.. శివరాత్రి వరకు సాధారణంగా వాతావరణం చల్లగా వుంటుంది. పగలు తక్కువ, రాత్రి ఎక్కుగా ఉన్నది. కానీ ప్రస్తుతం ఉదయం 7 గంటల తరువాత కూడా చల్లని వాతావరణం, పుడమి తల్లి పొగమంచు దుప్పటి కప్పుకున్నట్లు కనిపిస్తోంది. మొత్తానికి ఈ ప్రాంతం ఆహ్లాదకరంగా మారింది.

గ్రామసభలు గరంగరం

- కొనసాగిన నిలదీతలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు కోసం గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామసభలు గురువారం గరంగరంగా కొనసాగాయి. ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో తమ పేర్లు రాని లబ్దిదారులు అధికారులను గట్టిగా నిలదీశారు. దీంతో గ్రామసభలు కాస్త రసాభాసగా మారాయి.

వర్ని(చందూర్) : చందూర్ మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో ప్రజలు 'తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయంలో స్వయంగా రేషన్ కార్డుల కొరకు, ఇందిరమ్మ ఇళ్ల కొరకు ప్రజా పాలనలో అందజేసిన మా దరఖాస్తులు ఎటు పోయాయి. మా పేర్లు ఎందుకు రాలేదు.' అంటూ నిలదీశారు. ఇంటింటికి వచ్చి సర్వే చేసిన తరువాత కూడా తమ పేర్లు లేకుండా లిస్ట్ ఉండటం అధికారుల తప్పు కాదా అని ప్రశ్నించారు.

మళ్ళీ దరఖాస్తు చేసుకోండి..

ఏ పథకం అయితే రాలేదో వాటి కోసం మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులకు ప్రజలు సూచించారు.

రామారెడ్డి : మండలంలో రెడ్డిపేట్, స్కూల్‌తాండ, మోషన్‌పూర్, ఉప్పల్వాయి, కన్నాపూర్, కన్నాపూర్ తాండ తదితర గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. అర్హులై ఉండి లిస్టులో పేరు నమోదు కాని వారు దరఖాస్తు చేసుకుంటే సంక్షేమ పథకాలు అందుతాయని గ్యారంటీ ఏంటని అధికారులను ప్రశ్నించారు. ఒకే కుటుంబంలో గతంలో తల్లిదండ్రులకు, కొడుకు, కోడలుకు ఉపాధి హామీ జాబ్ కార్డు జారీ చేయడంతో, తల్లిదండ్రులపై వ్యవసాయ భూమి ఉండటంతో, కొడుకు కోడలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లిస్టులో పేరు రావడంపై రెడ్డిపేటలో తండ్రి కొడుకులు గొడవకు దిగారు. సంక్షేమ పథకాల అమలుపై అధికారులను పలు గ్రామాల్లో ప్రశ్నించారు. ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ప్రకటించగా, ఒక్కొక్క గ్రామానికి దాదాపు 5 నుంచి 10 ఇండ్లు మాత్రమే మంజూరు అవుతాయని, కానీ గ్రామాలలో వందలకు వందల మంది అర్హులను ఎంపిక చేయడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వ ముమ్మాటికి కాలయాపన చేయడానికి ఈ గ్రామ సభలను విమర్శించారు. లిస్టులో పేరు రానివారు అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో సువర్ణ, ఎంపీడీవో తిరుపతిరెడ్డి, ఏపీవో ధర్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు మంగళపల్లి నరేష్, లావణ్య, స్రవంతి, స్వర్ణలత, హరిలతా, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వర్ని : రసాభాసగా చందూర్ గ్రామసభ

లింగంపేట్ : గ్రామ సభలో పేర్లు రానివారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని డిఆర్‌డిఓ పిడి సురేందర్ గ్రామస్తులకు సూచించారు. మండలంలోని పోతాయిపల్లి, సూరాయిపల్లి, కోమటిపల్లి, కన్నాపూర్, రాంపల్లి, పోల్కంపేట్, లింగంపేట్ గ్రామాల్లో సభలను నిర్వహించారు. పోల్కంపేట్ గ్రామంలో నిర్వహించిన సభలో డిఆర్డిఎ పిడి సురేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామసభలో ఏవైనా అభ్యంత రాలుంటే వివరించాలన్నారు. కార్యక్రమంలో ఏడిఏ రత్నం, ఎంపీడీవో నరేష్, ఎంపీఓ మల్లారి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బుర్ర నారాగౌడ్, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ రాజు, కార్యదర్శి శ్రావణ్ కుమార్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, దిశ జిల్లా కమిటీ సభ్యులు రాజు దేశ్‌ముఖ్, సమన్వయ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య, మనిగిరి నాగరాజు, సంద బాలయ్య, రఫీయొద్దీన్, ప్రసాద్‌గౌడ్, రాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి : బీబీపేట్ మండలం జనగామ గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలో అధికారులను ప్రజలు నిలదీశారు. అర్హులను వదిలి అనార్హులకు ఇచ్చారంటూ సభలో గొడవకు దిగడంతో బిబిపేట్ మండల ఎస్సై ప్రభాకర్ పోలీసులతో వచ్చి ఎలాంటి గొడవ జరగకుండా చూశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అని పేరు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని గుంట, రెండు గుంటల భూమి ఉన్న ఈ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అర్హులు కాదని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

సదాశివనగర్ : మండలంలోని మర్కల్, ఉత్నూరు గ్రామాల్లో గ్రామసభలో అధికారులను ప్రజలు నిలదీశారు. సజ్జానాయక్ తండా, కల్వరాల్, యాచారం, పద్మాజివాడి గ్రామాల్లో సభలు ప్రశాంతంగా కొనసాగాయి. పద్మాజివాడి గ్రామ సభకు ప్రత్యేక అధికారి చందర్‌నాయక్, డిఎల్‌పిఓ శ్రీనివాసు పాల్గొన్నారు.

దోమకొండ : మండలంలోని అంబర్పేట్, సంగమేశ్వర్, ముత్యంపేట్ గ్రామ పంచాయతీ వద్ద గ్రామ సభలో లబ్దిదారుల ఎంపిక జాబితాలను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహసీల్దారు సంజయ్ రావు, పంచాయతీ కార్యదర్శులు, అధికారుల ఆధ్వర్యంలో చదివి వినిపించారు. గ్రామసభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి భూమి ఉన్న వారిని ఎంపిక చేశారాని, భూమిలేని వారికి వచ్చే విధంగా చూడాలని కోరారు.

పోలీస్ బందోబస్తు మధ్య జక్రాన్‌పల్లి గ్రామసభ..

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని ప్రజాపాలన గ్రామసభ పోలీస్ బందోబస్తు మధ్య నిర్వహించారు. మొదటగా మండల పంచాయతీ అధికారి యూసుఫ్ ఖాన్ ఆధ్వర్యంలో గ్రామసభ ప్రారంభించగా.. ప్రజలు ప్రశ్నల వర్షం కురిపించారు. ఎస్సై తిరుపతి జోక్యం చేసుకొని చెప్పిన మాటలు శ్రద్ధగా విని ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలన్నారు. అనంతరం తహసిల్దార్ కిరణ్‌మై హాజరై ప్రజల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల లిస్టు చదివేటప్పుడు ఆర్మూర్ ఆర్డీవో హాజరై ప్రజల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ చివరకు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు చేసుకున్న వారి పేర్ల వివరాలను చదివే ప్రయత్నం చేశారు. ఇందిరమ్మ ఇల్లు లేకుండా రెంటు ఉన్నటువంటి వారి వివరాలు చదివేటప్పుడు ప్రజలందరూ ఈ లిస్టు సక్రమంగా లేదని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ సురేంద్ర వర్మ, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



మాట్లాడుతున్న ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-గాంధారి

అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అమలులో ప్రాధాన్యత కల్పిస్తామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం మండలంలోని మాధవపల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభలో కలెక్టర్ పాల్గొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు ఈ నెల 26 నుంచి అమలు చేయనున్నట్టు వివరించారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందించనున్నట్టు తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కోసం గత ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న వారికి, కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసుకోవడం కోసం, గతంలో దరఖాస్తు చేసుకోని వారు ప్రస్తుత గ్రామ సభల్లో ఏర్పాటు చేసిన కౌంటర్‌లలో దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇండ్ల స్థలాలు ఉంచి పక్కా ఇళ్లు లేని నిరుపేదలు, ఇళ్ల స్థలాలు ఉండి పక్క ఇళ్లు లేని వారికి గ్రామ సభ ఆమోదం మేరకు మంజూరు చేయనున్నట్టు పేర్కొన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య ఉందని, నీటి ట్యాంకు ఉన్నప్పటికీ గ్రామంలోని పైప్‌లైన్ సరిగా లేవని తెలిపారు. స్వయం సహాయక బృందానికి సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి భవనం మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. గ్రామంలోని నిరుపేదలు అర్హత కలిగిన వృద్ధులకు ఫించన్లు మంజూరు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్‌రెడ్డి, ఎంపీడీఓ రాజేశ్వర్, వ్యవసాయ సహాయ సంచాలకురాలు లక్ష్మీప్రసన్న, వ్యవసాయ విస్తరణ అధికారి సూర్యప్రకాష్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వామ్యులు కావాలి

నవతెలంగాణ-బోధన్

పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవాల్యూయేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ పాలడుగు నగేష్ అన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జెసి)లో పర్యావరణ పరిరక్షణపై ఆయన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రేవల్యూషన్, తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో స్కూల్ ఎర్త్ క్లబ్ - యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాంలో భాగంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ బృందం ఆధ్వర్యంలో 6వ తరగతి నుంచి 9వ తరగతి పిల్లలను ఇద్దరి చొప్పున స్కూల్ ఎర్త్ క్లబ్‌గా ఎన్నుకొని కమిటీలు వేసినట్టు తెలిపారు. పర్యావరణాన్ని కాపాడటంలో విద్యార్థులు భాగస్వామ్యులు కావాలని అన్నారు. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, మెంటార్ టీచర్లు విద్యాసాగర్, రాకేష్, ఉపాధ్యాయులు, సిజిఆర్ జిల్లా ఇంచార్జి మామిడి శంకరయ్య, లీడ్ ఎర్త్ లీడర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-బోధన్

ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో గురువారం సాలూర మండల కేంద్రంలో చలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వికలాంగులకు, కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధనకే ఛలో ఫిబ్రవరి 10వ తేదీన ఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో సాలూరు మండల అధ్యక్షులు షేక్ నజీర్, మండల కార్యదర్శి సింగాడి లక్ష్మణ్, బోధన్ పట్టణ కార్యదర్శి శంకర్, ఉపాధ్యక్షులు సిరిగిరి దేవదాస్, దత్తు, గంగవ్వ, రామవ్వ, లక్ష్మి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

వివరాలను వెనువెంటనే

ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు
- బాలుర గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-బోధన్

ఈ నెల 26 నుంచి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలనతో పాటు, గ్రామ సభల ద్వారా సేకరించిన వివరాలను వెంటవెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. గురు వారం బోధన్ మండలం బండార్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో కలెక్టర్ పాల్గొన్నారు. గ్రామసభ నిర్వహిస్తున్న తీరును, సదుపాయాల కల్పనను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హులను గుర్తిస్తూ రూపొందించిన ముసాయిదా జాబితాను పరిశీలించి, గ్రామసభలో చదివి వినిపించారా? అని అడిగి తెలుసుకున్నారు. వివిధ పథకాల కోసం గ్రామ సభలో కొత్తగా వచ్చిన దరఖాస్తుల గురించి ఆరా తీశారు. వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ఎప్పటికప్పుడు సమగ్ర వివరాలను ఆన్‌లైన్లో అప్లోడ్ చేయించాలని ఆదేశించారు. వివిధ మార్గాల ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చొరవ చూపాలని అన్నారు. అనంతరం బోధన్ పట్టణ శివారులో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు.



గ్రామసభలో అధికారులకు కలెక్టర్ సూచనలు

స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని నిశిత పరిశీలన జరిపారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. కూరగాయలు, ఆహార పదార్థాలను ఎక్కడపడితే అక్కడ నేలపై ఉంచకుండా స్టీల్ డబ్బాలలో భద్రపర్చాలని, ఆహారం కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. ప్రతిరోజూ భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, కాలం చెల్లిన సరుకులు, నాసిరకం కూరగాయలను వినియోగించకూడదని, కోడిగుడ్ల నాణ్యతను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, వంట నూనె, ఇతర సరుకులు సరఫరా చేస్తే వెంటనే అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. మెనూ ప్రకారం విద్యార్థు లకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఎంపీడీఓ బాలగంగాధర్, స్థానిక అధికారులు ఉన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

స్పౌజ్ బదిలీల ద్వారా ఒకే జిల్లాకు చేరుకున్న ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం కలెక్టర్ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిసెంబర్ 2021లో వెలువడిన 317 జీవో ద్వారా ఉపాధ్యాయ దంపతులను వేరు వేరు జిల్లాకు బదిలీలు అయ్యారని అన్నారు. మూడు సంవత్సరాలుగా భార్య ఒక జిల్లాలో, భర్త ఒక జిల్లాలో విధులు నిర్వహిస్తూ ఎంతో ఆవేదనకు, మానసికంగా ఆందోళనకు గురయ్యారని తెలిపారు. గత ప్రభుత్వంలో అనేక ఆందోళనలు జరిపినప్పటికీ సమస్యను పరిష్కరించలేకపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి మంత్రుల సబ్ కమిటీని ఏర్పాటు చేసి కమిటీ రిపోర్ట్ ఆధారంగా జీవో నెంబర్ 243 ద్వారా విడిపోయిన భార్య భర్తలు ఒక దగ్గరకు చేర్చిందని తెలిపారు. దీనిలో భాగంగానే పాఠశాల విద్యాశాఖలో రాష్ట్రంలో 834 స్పౌజ్ బదిలీలను చేపట్టిందని, నిజామాబాద్ జిల్లాకు 57 మంది ఉపాధ్యాయులు స్పౌజ్ బదిలీల ద్వారా రావడం జరిగిందని అన్నారు. ఈ స్పౌజ్ బదిలీల ద్వారా తమ కుటుంబాలను కలిపిన సీఎం రేవంత్‌రెడ్డికి, 317- మంత్రుల సబ్ కమిటీ చైర్మన్ దామోదర్ రాజనర్సింహకు, సబ్ కమిటీ సభ్యులు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వివిధ కారణాలతో మిగిలిన అప్ గ్రేడేషన్ అయిన భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులు, మిగిలిన స్కూల్ అసిస్టెంట్లు, ఇంటర్ డిస్ట్రిక్ట్, సెంట్రల్ స్పౌజ్ లాంటి వారి విషయంలో కూడా మానవతాదక్పథంతో సానుకూల నిర్ణయం తీసుకొని సాధ్యమైనంత తొందరగా వారిని కూడా బదిలీ చేయాలని వేడుకున్నారు. కార్యక్రమంలో స్పౌజ్ ఫోరం రాష్ట్ర కోకన్వీనర్ సోమయ్యగారి నరేష్, బాలరాజు, రాజు, సుమన్, సుధాకర్ రాజేశ్వరి, సౌజన్య, భారతి, తదితరులు పాల్గొన్నారు.

గీతకార్మికుల గ్రామ బహిష్కరణ అవాస్తవం

- తాళ్ళరాంపూర్ గ్రామ కమిటీ
- గీతకు సరిపోయేటన్ని ఈత చెట్లు లేవు
- గ్రామ కమిటీకి డబ్బులెలా చెల్లించేది
- గీత కార్మికుల ఆవేదన

నవతెలంగాణ-ఏర్గట్ల

గత కొన్ని నెలల నుంచి తాళ్ళరాంపూర్ గ్రామ కమిటీకి, గీత కార్మికులకు కల్లుగీత విషయంలో వివాదం నడుస్తూనే ఉంది. ఇది చిలికి చిలికి పెద్ద సమస్యగా మారింది. విషయం పోలీస్‌లు, ఆబ్కారీ అధికారులు, నాయకుల వద్దకు వెళ్ళినా.. ఇరువురికి సయోధ్య కుదరక సమస్య పరిష్కారం కావడం లేదు.

వివరాల్లోకెళ్తే.. తాళ్ళరాంపూర్ గ్రామంలో 48 గీత కార్మిక కుటుంబాలున్నాయి. అందులో 23 మంది గీత వృత్తిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నారు. ప్రతి సంవత్సరం గ్రామాభివృద్ధి కోసం గ్రామ కమిటీకి ఒప్పందం ప్రకారం డబ్బులు చెల్లించడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఈసారి కొంత డబ్బు ఎక్కువ మొత్తంలో చెల్లించాలని గ్రామ కమిటీ వారు అన్నారని, అంత పెద్ద మొత్తంలో తాము డబ్బులు చెల్లించలేమని గౌడ కులస్తులు అనడంతో లొల్లి ముదిరిందని, అడిగినన్ని డబ్బులు ఇవ్వకపోవడంతో, తమను కమిటీ వారు బహిష్కరణకు గురిచేశారని గౌడ కులస్తులు ఆరోపించారు. ఇదే విషయమై గ్రామ కమిటీ సభ్యులను వివరణ కోరగా.. తాము గౌడ కులస్తులను బహిష్కరణకు గురి చేయలేదని, కొన్ని వార్త పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాల్లో వచ్చిన వార్తలు అవాస్తవమని తెలిపారు. వారిని తాటి చెట్లు గీయుమని అన్నామని, ఈత కల్లులో ఎలాంటి మత్తు పానీయాలు, చక్కెర కలుపకుండా, స్వచ్ఛమైన ఈత కల్లు మాత్రమే పోయాలని కోరామని అన్నారు. వారు ఒప్పుకోక పోగా, తమను వేధిస్తున్నారని మాపై కేసులు పెట్టారని తెలిపారు. ఇప్పటికైనా సామరస్యంగా వారితో కలిసిపోవడానికి సిద్ధంగా ఉన్నామని కమిటీ సభ్యులు తెలిపారు. గౌడ కులస్తులను ఈ విషయమై వివరణ కోరగా.. అదంతా అవాస్తవమని, తాము కల్లు గీసుకోవడానికి సరిపోయేటన్ని చెట్లు లేవని, కొన్ని చెట్లతో కల్లు గీసుకుని తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని, తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని, గ్రామ కమిటీకి డబ్బులు ఎలా కట్టాలో తెలియక తమ బతుకు దుర్భరమయ్యిందని అన్నారు. ఇదే కాక తమ గ్రామానికి చెందిన వారికి, మేము గీసిన కల్లు అమ్ముకోకుండా గ్రామాభివృద్ధి కమిటీ వారు కొందరు వ్యక్తులను తమకు కాపలా ఉంచి తమను కల్లు అమ్ముకోకుండా చేశారని ఆరోపించారు. ఇదిలా ఉంటే పాత గొడవలు మనసులో పెట్టుకోకుండా.. ఇరువురు సయోధ్యకు వచ్చి సమస్య పరిష్కరించుకోవాలని అధికారులు, పోలీస్‌లు, గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అర్హులైన పేదల కోసమే గ్రామ సభలు

- అదనపు కలెక్టర్ విక్టర్

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రభుత్వం అర్హులైన పేదల ఎంపిక కోసమే గ్రామసభలు చేపడుతుందని అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు. గురువారం మండలంలోని సంతాయిపేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడారు పేద కుటుంబాలు అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. లబ్ధిదారులు సభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకోని అర్హులైన లబ్ధిదారులు ఉంటే సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ఎంపికలో ఎవరి ప్రమేయం ఉండదని అధికారులు నిక్కచ్చిగా వ్యవహరించి ఎంపిక జాబితా రూపొందిస్తారని అన్నారు. మండలంలోని కరడుపల్లి గ్రామంలో నిర్వహించిన సభలో లబ్ధిదారుల పేర్లు చదివి వినిపించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, వ్యవసాయశాఖ అధికారి నరసింహులు, ఎంపీఓ సవితారెడ్డి, ఏపీఎం మనోహర్, సీసీ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్, సుతారి సాయవ్వ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు రాజేందర్, ఇరు గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర కాల్‌ను దుర్వినియోగం చేసిన వ్యక్తికి జైలుశిక్ష

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని గోశాలకు చెందిన షేక్ షారుక్ అనే వ్యక్తి మద్యం తాగి పలుమార్లు అత్యవసర సమయంలో ఉపయోగించే 100 డయల్‌కు కాల్ చేసి పోలీసుల సమయాన్ని వృథా చేసినందుకు అతనిని గురువారం సెకండ్ క్లాస్ న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా ఒకరోజు జైలుశిక్ష విధించినట్లు బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు. అలాగే బోధన్ పట్టణంలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకుని కోర్టులో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా సమాజ సేవ చేసేలా శిక్ష విధించినట్లు ఆయన తెలిపారు.

మాజీ ప్రజా ప్రతినిధి ఇంట్లో పెన్షన్ల పంపిణీ..?

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో ఓ మాజీ ప్రజా ప్రతినిధి ఇంట్లో ప్రతినెలా అర్హులకు పంపిణీ చేసే పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. ఆసరా పెన్షన్లను గ్రామపంచాయతీ లేదా పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో పంపిణీ చేయాల్సి ఉండగా రానున్న సర్పంచ్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సదరు మాజీ ప్రజా ప్రతినిధి తన నివాసంలో పెన్షన్లను పంపిణీ చేస్తూ తానే ప్రజా సేవ చేస్తున్నట్లు ప్రచారం చేస్తున్నట్లు గ్రామస్తులు కొందరు ఆరోపిస్తున్నారు. మాజీ ప్రజా ప్రతినిధి ఇంట్లో పెన్షన్ల పంపిణీపై ఎంపీడీవో, మండల పోస్ట్ ఆఫీస్ అధికారి ఎస్పియంకు గ్రామస్తులు ఫిర్యాదు చేసినా.. మాజీ ప్రజాప్రతినిధి, గ్రామంలోని పెన్షన్ పంపిణీ నిర్వాహకుడి తీరు మారడం లేదని గ్రామస్తులు అంటున్నారు.

100 కెవి ట్రాన్స్‌ఫార్మర్లు అందజేత



- ఓవర్ లోడ్, లోవోల్టేజ్ నివారణకు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

వేసవి ప్రణాళికలో భాగంగా విద్యుత్ శాఖ డిఈ ఆపరేషన్ డిచపల్లి ఉత్తం జాడే మండలంలోని మునిపల్లి గ్రామంలో ఓవర్ లోడ్‌లో వోల్టేజి నివారణకు అదనపు 100 కెవి సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్లు చార్జ్ చేయడం జరిగిందని ఏఈ ప్రవీణ్ కుమార్ తెలిపారు. రానున్న వేసవిలో విద్యుత్తు డిమాండ్‌ని దృష్టిలో పెట్టుకొని, మండలంలోని పలు గ్రామాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చినట్టు చెప్పారు. 15కెవి కెపాసిటీ గల ట్రాన్స్‌ఫార్మర్లు లక్ష్మాపూర్ గ్రామంలో అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో లైనిన్స్పెక్టర్లు, లైన్మెన్లు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డీసీసీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్, ఏర్గట్ల కో-ఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ దేవేంధర్ సంయుక్తంగా 50 క్రీడా దుస్తులను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు ఆటల్లో, చదువుల్లో గ్రామానికే గాక జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, తమవంతు సహకారం పాఠశాలకు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు క్రీడా దుస్తువులు అందజేసిన శివన్నోళ్ళ శివకుమార్‌ను, దేవేంధర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణాచారి,ఉపాధ్యాయుల బృందం సన్మానించారు. కార్యక్రమంలో కో-ఆపరేటివ్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

26న రాజ్యాంగం, అంబేద్కర్ చిత్రపటం పెట్టాలి

- సీఎం రేవంత్ రెడ్డికి లక్ష ఉత్తరాలు



ఉత్తరాలు చూపుతున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జనవరి 26న భారత రాజ్యాంగం, అంబేద్కర్ చిత్రపటం పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లక్ష ఉత్తరాలు పంపుతున్నామని డిఎస్‌పి జిల్లా అధ్యక్షులు మహిపాల్ మహారాజ్ తెలిపారు. గురువారం నగరంలోని ఆర్ఎంపీ అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మహిపాల్ మహారాజ్ మాట్లాడుతూ.. భారత గణతంత్ర దినోత్సవం - భారత రాజ్యాంగ అమలు దినం ఐన రిపబ్లిక్ డే రోజు జనవరి 26న జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగ గ్రంథాన్ని, దాని రూపశిల్పి డా. అంబేద్కర్ చిత్రపటాన్ని అక్కడ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతిరోజూ విద్యా సంస్థలలో విద్యార్థులు చదివే ప్రార్ధనా స్థానంలో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా చదివించేలాగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంస్థలను, ప్రభుత్వేతర సంస్థలను కూడా ఆదేశించాలని డిమాండ్ లేఖను రాస్తున్నామన్నారు త్వరగా అమలు నిర్ణయాన్ని జీవో ద్వారా తీసుకుంటారనీ ఆశిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్, జిల్లా నాయకులు మురళి, ప్రశాంత్, సుభాష్, మండలాల అధ్యక్షులు మైపాల్, శ్రీకాంత్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌తో ఉద్యోగ నియామకాలు



నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలండర్ ఇచ్చి ఉద్యోగ నియామకాల కార్యక్రమం చేపడుతున్నందున నిరుద్యోగులకు ఉపయోగపడే విధంగా గ్రంథాలయాలను అధునాతనం చేయాలని నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంత రెడ్డి రాజారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని కృష్ణారెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంశీకృష్ణ అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జయంతి కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని కృష్ణారెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంశీకృష్ణ ఆహ్వానం మేరకు నిజామాబాదు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంత రెడ్డి రాజారెడ్డి, మెదక్ జిల్లా కేంద్ర గ్రంథాలయం సందర్శించారు, మెదక్, నిజామాబాద్ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధి పై చర్చించారు. భవిష్యత్తులో తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలండర్ ఇచ్చి ఉద్యోగ నియామకాల కార్యక్రమం చేపడుతున్నందున నిరుద్యోగులకు ఉపయోగపడే విధంగా గ్రంథాలయాలను అణఉనాతనం చేయాలని ఇరువురు చైర్మన్లు నిర్ణయించారు. నిజామాబాదు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంత రెడ్డి రాజారెడ్డిని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, కార్యదర్శి గ్రంథాలయ సిబ్బంది కే. నరేందర్ రెడ్డి, యాదగిరి, స్వామి, జే. ఉమాదేవి పాఠకులు ఘనంగా సన్మానించారు.

గంజాయికి దూరంగా ఉండాలి : ఎస్ఐ

నవతెలంగాణ-ఏర్గట్ల

గంజాయి నిర్మూలన, అవగాహన అనే అంశంపై మండల హ్యూమన్ రైట్ కౌన్సిల్ అధ్యక్షులు సల్ల నవీన్, ఉపాధ్యక్షులు తోపారం రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై రాము చేతుల మీదుగా గురువారం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై రాము మాట్లాడుతూ... గంజాయికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని, దాని వల్ల జీవితాన్ని నాశనం చేసుకోకూడదని అన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ శివ చరణ్, ఆర్.ఐ సదానందం,తదితరులు పాల్గొన్నారు.

పదివేల ఆర్థిక సహకారం

నవతెలంగాణ-నవీపేట్

మండల కేంద్రంలోని బేగరి గంగారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి మీ కోసం మేము సంస్థ ద్వారా పదివేల ఆర్థిక సహకారాన్ని గురువారం అందించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రఘుపతి లక్ష్మయ్య, సభ్యులు డాక్టర్ మోహన్ మాట్లాడుతూ మీకోసం మేము సంస్థ ద్వారా నవీపేట్ మండల కేంద్రంలో అనేక పేద కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించామని, భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మహిపాల్, మహేష్, ధనుంజయ్, సూరిబాబు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ కంఠేశ్వర్

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో 6వ తరగతి ప్రవేశాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఇందల్వాయి - ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రధానాచార్యులు రమేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి ప్రవేశాలకు ఫిబ్రవరి 16 వరకు ఆన్ లైన్ దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇందల్వాయి మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో 6వ తరగతిలో బాలికలకు 30 సీట్లు, బాలురకు 30 సీట్లు ఖాలీలు ఉన్నాయని, ఆసక్తిగల అభ్యర్థులు https://tsemrs.telangana.gov.inలింక్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

నారా లోకేష్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా టీడీపీ పార్టీ కార్యాలయంలో గురువారం కేక్ కట్ చేశారు. టీడీపీ నిజామాబాద్ అర్బన్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. భవిష్యత్తు రథసారథి అంటూ నినాదాలు చేస్తూ, తండ్రిని మించే తనయుడు కావాలని కోరుకున్నారు. కార్యక్రమంలో అంబిక సత్యనారాయణ, బొబ్బ నరసింహారావు, లవంగ రాజు, శంకర్ ముదిరాజ్, ఏల్లంకి పురుషోత్తం, గంగోని రాజేశ్వర్, వేముల నాగేశ్వరరావు, బాలాజీ గౌడ్, లక్ష్మణ్, రషీద, బిందు, సుధాకర్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.



ఏర్గట్ల : ఆందోళన చేస్తున్న గ్రామస్తులు



ముప్కాల్‌లో...



ఆర్మూర్‌లో...

అర్హులమైనా జాబితాలో పేర్లెందుకు లేవు?

- రసాభాసాగా తొర్తి, ముప్కాల్లో గ్రామసభలు

నవతెలంగాణ-ఏర్గట్ల

తొర్తిలో గ్రామసభ రసాభాసాగా కొనసాగింది. పథకాలకు తాము అర్హులుగా ఉన్నా తమ పేర్లు జాబితాలో లేకపోవడంతో కొందరు గ్రామస్థులు ఆందోళన వ్యక్తంచేశారు. తమ పేర్లు జాబితాలో ఎలా రావని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఎస్సై రాము పోలీస్ బృందంతో అక్కడికి చేరుకుని ఆందోళన చేస్తున్న వారిని సముదాయించడంతో గొడవ సద్దుమణిగింది. కార్యక్రమంలో ఎంపీఓ శివ చరణ్,ఏఓ వైష్ణవ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్ : 'ప్రజాపాలన-ప్రజాసంక్షేమ' పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్లకోసం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం గ్రామసభ నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి స్రవంతి అధ్యక్షతన గ్రామసభ చేపట్టారు. మొదటగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాను చదివి వినిపించారు. 177 మంది ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఎంపిక అయ్యారు. రుణమాఫీ రూ.2 లక్షలు పొందిన రైతులు 163 మంది వివరాలు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కోసం 1,467 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అర్హులైన 600 మంది జాబితాను వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ వివరాల్లో జాప్యం జరిగిందని గ్రామస్తులు అధికారులపై ఆగ్రహించారు. ఈ విషయంలో కొద్దీ సేపు గ్రామసభ రసాభాసగా మారింది. పోలీసుల జోక్యంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం యధావిధిగా గ్రామసభ కొనసాగింది. సర్వే ద్వారా ప్రభుత్వ భూములను గుర్తించడం జరిగిందన్నారు. దాదాపు 60 ఎకరాల విస్తీర్ణంగల పలు రకాల భూములు గుర్తించారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి జాబితా చదివారు. అందులో 153 మందిని గుర్తించి రేషన్ కార్డులు అందివ్వనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్ ఆనంద్, తహశీల్దార్ కృష్ణ, వ్యవసాయ అధికారి సాయికృష్ణ, ఎంపీవో గౌస్ మోహినోద్దీన్, ఏపీవో ఇందిరా, పంచాయతీ సెక్రటరీ మల్లేష్ యాదవ్, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

జక్రాన్‌పల్లి : మండలంలోని తొర్లికొండ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో మొదటగా నాలుగు ప్రజాపాలన ప్రభుత్వ పథకాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సతీష్ మాట్లాడుతూ ఈ నాలుగు ప్రభుత్వ పథకాలలో ఎవరి పేరైనా అర్హులై ఉండి రాకుంటే మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్ కుమార్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఏపీవో రవి, ఆర్మూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనకరవి, శ్రీనివాస్ గౌడ్, తాజుద్దీన్, బ్రాహ్మణపల్లి సింగిల్ విండో చైర్మన్ నర్సారెడ్డి, తెల్లన్న, సాయి రెడ్డి, వినోద్ రాజేశ్వర్ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆర్మూర్ : ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని 6, 25,35,14,10, 27,28, వార్డులో గురువారం నిర్వహించిన వార్డు సభలో పాల్గొని మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రజా పాలన గ్రామసభలు నిర్వహిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ సాయి బాబా గౌడ్, పట్టణ కౌన్సిలర్ లు పొద్దుటూరి మురళీధర్ రెడ్డి, కొంత మురళి,మురళీధర్,బాదం రాజకుమార్, ఇంతయాజ్, అథిక్, సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు భుపెందర్, రవీందర్ రెడ్డి, విజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం

- రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. గురువారం కమ్మర్ పల్లి మండలం కోనాపూర్ గ్రామంలో గ్రామ సభను మానాల మోహన్ రెడ్డి సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతు బంధు సాగు చేసే భూమితో పాటు వెంచర్లుగా మారిన భూములకు, గుట్టలకు, రోడ్లకు ఇచ్చారన్నారు. దీంతో మన ప్రాంతంలోని గుట్ట భూమి ఆయన 106 ఎకరాలకు రైతుబంధు వ్చిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కేవలం సాగు చేసే వారికే రైతుబంధు రావాలనే ఆలోచనతో సాగు చేసే భూమిని సర్వే చేయించినట్టు తెలిపారు. తద్వారా రైతుబంధు ఆలస్యం అయిందన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేశారని, బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా మార్పులు, చేర్పులు మాత్రమే చేసిందని అన్నారు. ప్రస్తుతం పేద కుటుంబాలన్నింటికీ కొత్త రేషన్ కార్డులు అందించడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ పేదవారికి కూడా ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని విమర్శించారు. భూమి ఉండి చిన్నచిన్న గుడిసెలలో నివాసం ఉంటున్న వారికి ఇల్లు కట్టుకోవడానికి రూ.5



గ్రామసభ నిర్వహిస్తున్న పలువురు

లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు అర్హులైన వారికి ఇల్లు వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. భూమి ఉండి ఇల్లు లేకుండా కోనాపూర్ గ్రామంలో 94 దరఖాస్తులు వచ్చాయని వారికి ఇల్లు కట్టుకోవడానికి మంజూరు చేసి అనంతరం ప్రభుత్వ భూమిని పరిశీలించి భూమి లేని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు కచ్చితంగా ఇస్తామన్నారు.

జాబితాలో పేరు రానివారు అధైర్య పడొద్దు....

జాబితాలో పేరు రానివారు అధైర్య పడాల్సిన అవసరం లేదని, మళ్లీ వచ్చే విడుతలో మిగిలిన పేర్లు వస్తాయని, ఒకవేళ ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని మానాల మోహన్ రెడ్డి సూచించారు. ఏప్రిల్ నుండి రేషన్ షాపులలో ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తుందన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. కోనాపూర్ కు రావాలంటే రోడ్లు సరిగా ఉండేవి కాదని కానీ 2004లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత కోనాపూర్ గ్రామానికి రోడ్లు మంజూరు చేసి బ్రిడ్జి నిర్మించడం జరిగిందన్నారు. కోనాపూర్ గ్రామానికి బస్సు రావడం లేదని గ్రామస్తులు బాధపడుతున్నారు, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి గ్రామానికి బస్సు వేయించే బాధ్యత నాది అని మానాల మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. కొంతమందికి 500 రూపాయల వంట గ్యాస్ సిలిండర్ రావడం లేదని, రానివారు ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి పథకాలు రానివారికి అడిగి తెలుసుకుని సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రామంలో గ్యాస్ డీలర్ తో మాట్లాడి క్యాంపు ఏర్పాటు చేయించాలని ఎమ్మార్వో ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, తహసిల్దార్ ఆంజనేయులు, మండల పంచాయతీ అధికారి సదాశివ్, ఈజీఎస్ ఏపీవో సదానంద్, పంచాయతీ ప్రత్యేక అధికారి అమీర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తక్కూరి దేవేందర్, చిన్నోళ్ల రెడ్డి, జలేందర్, గడ్డం అశోక్ రెడ్డి, లక్పతి, హనుమండ్లు, అరుణ్ కుమార్ రెడ్డి, పవన్ రెడ్డి, జీవన్, లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.

హై సెక్యూరిటీ లాక్‌లను వాడాలి

- ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి
- వస్త్రవ్యాపార మర్చంట్ అసోసియేషన్ సభ్యులకు.. దొంగతనాలు, సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-కంఠేశ్వర్

దొంగతనాలు సైబర్ నేరాలపై వస్త్ర వ్యాపార మర్చంట్ అసోసియేషన్ సభ్యులకు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, ఒకటవ టౌన్ ఇన్‌స్పెక్టర్ రఘుపతి ఒకటవ టౌన్ ఏరియాలో ఉన్న వస్త్ర భవన్ (క్లాత్ భవన్) వస్త్ర వ్యాపారులకు (మర్చంట్) ఓనర్స్‌కు దొంగతనాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఫిజికల్ సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలన్నారు. హై సెక్యూరిటీ లాక్‌లను వాడాలని, బిజినెస్ సమయం తరువాత గోల్డ్, క్యాష్ సేఫర్‌లో భద్రపర్చాలన్నారు. సేఫర్‌లు ఎవరికీ కనిపించని ప్లేస్ లో పెట్టాలని, క్యాష్ ట్రాన్సక్షన్స్‌ను తగ్గించి, డిజిటల్ ట్రాన్సక్షన్స్ మాత్రమే చేయాలని తెలిపారు. షాప్‌లలో హై రిజల్యూషన్ సీసీటీవీ కెమెరాలు బిగించాలని, వాటిని క్లౌడ్ స్టోరేజ్ కి అనుసంధానం చేయాలని, షాపుల్లో అలారం సిస్టంని ఇన్స్టాల్ చేసుకోవాలని, వాటిని పోలీస్ స్టేషన్‌కి అనుసంధానం చేయాలని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఏ విధంగా నడుచుకోవాలో పని వాళ్లకు ముందే ట్రయల్ చేయించాలని తెలిపారు. సరిపడా గూర్ఖాలని నియమించి, తగు పెట్రోలింగ్‌ని ఏర్పాటు చేయాలన్నారు. ప్యానిక్ బటన్స్ ని ఏర్పాటు చేసుకొని అవసరం అయినప్పుడు ఉపయోగించాలని, క్యాష్, గోల్డ్ తరలించే వాహనాలకు జిపిఎస్ ట్రాకెర్స్‌ను ఏర్పాటు చేయాలని, దొంగతనం, దొమ్మి, డామేజెస్ సెక్యూర్ కంప్రెహెన్సివే ఇన్సూరెన్సు కవరేజ్ చేపించాలని అన్నారు. ఇందులో దాదాపు 80 మంది వస్త్ర వ్యాపారులు, షాప్ యజమానులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి

సిపిఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈనెల 25నుండి సంగారెడ్డి పట్టణంలో జరగనున్న సిపిఐ(ఎం)రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ నగర నాయకులు కోరారు. గురువారం నగరంలోని కార్యాలయంలో మహాసభల పోస్టర్‌ను విడుదల చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర మహాసభలు 25 నుండి 28వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయని, 25న భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు పార్టీ అఖిలభారత నాయకులు బృందాకరత్, బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఎస్ వీరయ్య తదితరులు హాజరవుతారని తెలిపారు. నగరంలోని కార్మికులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభల్లో ప్రజా సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపైన పోరాట రూపకల్పన చేయటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కటారి రాములు, నల్వాల నరసయ్య అనసూయమ్మ, నరేష్, ఉద్ధవ్, కృష్ణ, ఇతరులు పాల్గొన్నారు.

సీనియర్ న్యాయవాది సదానంద్‌రెడ్డి మృతికి సంతాపం

- బార్ అసోసియేషన్

నవతెలంగాణ-కంఠేశ్వర్/ ఆర్మూర్

నిజామాబాద్ బార్ అసోసియేషన్ సీనియర్ పొద్దుటూరు సదానంద్‌రెడ్డి గురువారం మృతి చెందారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. సుదీర్ఘకాలం న్యాయవాదిగా పనిచేసి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ముంపు గ్రామాల రైతులకోసం న్యాయస్థానాలలో పలు సివిల్ దవాలు వేసి విజయం సాధించించారని తెలిపారు. రెడ్డి మృతికి రెండు నిమిషాలు మౌనం వహించి శ్రద్ధాంజలి ఘటించినట్లు తెలిపారు. బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు కిరణ్‌కుమార్‌గౌడ్, తుల గంగాధర్ మాట్లాడారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు రాజు, కార్యదర్శి దొన్పల్ సురేష్, కోశాధికారి దీపక్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : సీనియర్ న్యాయవాది పి.సదానంద్ రెడ్డి మృతికి గురువారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాపం తెలుపుతు రెండు నిముషాలు మౌనం పాటించారు . న్యాయవాదులు విధులకు హాజరుకాలేరు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తెడ్డు నర్సయ్య, ఉపాధ్యక్షులు పోడేటి శంకర్,సెక్రటరీ డి.అరుణ్, లైబ్రేరియన్ టి.సుకేష్, న్యాయవాదులు భూపతి రెడ్డి, గంగారెడ్డి, శ్రీధర్, రమేష్, మోహన్, అజిత్, గణేష్, శ్రీనివాస్, శ్రవణ్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్: సంతాపం వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

బడిబయట పిల్లల గుర్తింపు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని ఆయా గ్రామాల్లో తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో బడి బయట పిల్లల గుర్తింపు కార్యక్రమాన్ని విద్యాశాఖ వారు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఏర్గట్ల మండల సీఆర్పీలు మహేంధర్, గంగాప్రసాద్ సర్వేను నిర్వహించారు. విద్యా హక్కు చట్టంలో భాగంగా విద్యార్థులకు ఉచిత విద్య, పుస్తకాలు, దుస్తువులు, మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వం అందిస్తుందని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యను అభ్యసించాలని సూచించారు.

బాధితునికి సెల్‌ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని అయ్యపల్లి తాండకు చెందిన బాధితుడికి గురువారం ఎస్సై సుధాకర్ పోయిన సెల్ ఫోన్‌ను అప్పగించారు. అయ్యపల్లి తాండాకు చెందిన మునావత్ రమేష్ గత వారం రోజుల క్రితం తన మొబైల్ ఫోన్ పోయిందని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ట్రేస్‌చేసి బాధితునికి అతని మొబైల్ అప్పగించారు. సెల్‌ఫోన్‌ను పోగొట్టుకుంటే బాధితులు వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఆందోళన చెందవద్దని ఆయన అన్నారు.


సెల్‌ఫోన్ అప్పగిస్తున్న ఎస్సై సుధాకర్

బాధితులకు పోగొట్టుకొన్న ఫోన్‌లు అందజేత

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్‌లు పోగొట్టుకున్న బాధితులకు సంబంధించిన 14 సెల్‌ఫోన్‌లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించిన పోలీసులు వాటిని గురువారం సంబంధిత వ్యక్తులకు అందించినట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా పోగొట్టుకొన్న ఫోన్‌లను తిరిగి పొందిన బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.


సెల్‌ఫోన్‌లను అప్పగిస్తున్న సీఐ వెంకటనారాయణ

పిట్లంలో డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటుకు కృషి

- జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

నవతెలంగాణ-పిట్లం

పిట్లం మండల కేంద్రంలో డిగ్రీ కళాశాలతో పాటు ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సహకార పరపతి సంఘం నూతన బిల్డింగ్ భవనంతో పాటు కారేగావ్, తిమ్మానగర్ నూతన బిల్డింగ్ భవనాలు, దుకాణ సముదాయాలను తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మారా గంగారెడ్డి, ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ కుంట రమేష్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల అభివృద్ధికి సహకార సంఘాలు తోడ్పడతాయన్నారు. రైతులందరూ కూడగట్టుకుని ఒకరి కోసం ఒకరు పరస్పర సహకారాలు అందించుకుంటూ అభివృద్ధికి సహకార సంఘాలు కృషి చేస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రైతు ప్రభుత్వమని కొనియాడారు. మండల కేంద్రంలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేందుకుగాను డిగ్రీ కళాశాలతో పాటు, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. మద్దెల చెరువు నుంచి పిట్లం డబుల్ రోడ్డులో అక్కడక్కడ మిగిలిపోయిన రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ అనుమతులు లభించాయని, ఆ రోడ్డు పనులను త్వరలో పూర్తి చేస్తామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నాగమడుగు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తయినాయని అబద్ధపు మాటలు వెలిబుచ్చారన్నారు. ప్రాజెక్టు పనులు పూర్తయినట్లయితే 400 ఎకరాల భూమిని రైతులు కోల్పోవాల్సి వచ్చుండేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకూడదనే భావనతో రీడిజైనింగ్ జరిపి 370 ఎకరాల సౌలభ్యం కోసం సౌత్ కొరియా టెక్నాలజీ సహకారంతో త్వరలో ప్రాజెక్టు పనులు పూర్తిచేసి 45వేల ఎకరాలకు సాగునీరు అందేలా కృషి చేస్తున్నామన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియం నిర్మాణం కోసం ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. యువకుల్లో క్రీడా స్ఫూర్తినింపేందుకుగానూ పూర్తిస్థాయిలో క్రీడా సామగ్రిని సైతం అందేలా సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్లు శపథంరెడ్డి, సాయిరెడ్డి, వెంకట్‌రెడ్డి, నాగిరెడ్డి, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, సంఘం సీఈఓలో సంతోష్‌రెడ్డి, నరసింహారెడ్డి, సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


రిబ్బన్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

ప్రభుత్వ పథకలపై ప్రజల అపోహలు తొలగించాలి..

ప్రభుత్వ పథకాల అమలు తీరు పట్ల ప్రజల అపోహలను తొలగించాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అధికారులకు సూచించారు. మండల కేంద్ర గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలపై కొందరు అపోహలు సృష్టించి ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని తెలిపారు. అలాంటి పుకార్లకు తావివ్వకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భూమిలేని నిరుపేద రైతు కూలీలుగా గుర్తించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రూ.12 వేలను అందిస్తున్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ పదేళ్లలో ఒక్క రేషన్ కార్డ్ సైతం ఇవ్వలేదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు అందజేస్తుందని అన్నారు. అలాగే నియోజకవర్గంలో పేదలకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. అయినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి సొంతింటి కల నెరవేర్చనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతితో పాటు, పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో కమలాకర్, పంచాయతీ సెక్రెటరీ బలరాం, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు రూ.50 వేలు అందజేత


సీఐ చంద్రశేఖర్‌రెడ్డి సన్మానించిన పలువురు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రియా డీలక్స్ రోడ్డులో ఉన్న వర్తక, వాణిజ్య, వ్యాపార సముదాయాల వారితో ఆ ఏరియాలో ఉన్న వ్యాపార సముదాయాల యజమానులతో, సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు మీటింగ్‌ను ఏర్పాటు చేసినట్టు పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా కౌన్సిలర్లు అయిన చాట్ల రాజేశ్వర్, మోటూరి శ్రీకాంత్, ఇతర పెద్దలు పాల్గొని సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు తమ వంతుగా కృషి చేస్తామని హామీనిచ్చారు. అంతేగాక ప్రియ డీలక్స్ రోడ్డు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రూ.50 వేలు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కోసం ఇచ్చినట్టు పేర్కొన్నారు. కౌన్సిలర్‌లు ఇద్దరు చెరో రూ.25 వేలు ఇచ్చేందుకు ఒప్పుకున్నారని తెలిపారు.

గాంధారి నుంచి పండరీపూర్‌కు పాదయాత్రగా విఠలేశ్వర భక్తులు


పాదయాత్ర చేస్తున్న భక్తులు

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రం నుంచి పండరీపూర్ దేవస్థానం వరకు పాదయాత్రగా వెళ్తున్న విఠలేశ్వర స్వామి భక్తులను కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు, ఎంపీటీసీ తూర్పు రాజులు కండువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా తూర్పు రాజులు మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు రమేష్ పటేల్, దేమిశ్యామ్, తూర్పు గంగ రాజయ్య, గాండ్ల రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

బడి బయట పిల్లల గుర్తింపు



నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని సజ్జనపల్లి గ్రామంలో బడిబయటి పిల్లలను గుర్తించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయన్న తెలిపారు. బడి బయట పిల్లల సర్వేలో భాగంగా గురువారం ఎక్కపల్లి గ్రామంలో గుర్తించిన బడిబయటి విద్యార్థి విష్ణు వారి తల్లిదండ్రులకు సిఆర్‌పి రాజు తల్లిదండ్రుల వద్దకు చేరుకొని వారికి అవగాహన కల్పించారు. సజ్జనపల్లి గ్రామానికి చెందిన సంతోష్ అర్ధాంతరంగా బడి మానేయడంతో వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయన్న, సిఆర్పి రాజు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, రవి, పార్వయ్య, ప్రతిమ, సమతా, రాజు, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ జయంతి

నవతెలంగాణ-విలేకరుల బృందం

కామారెడ్డి: కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యార్థి సేన ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు కేకే వినయ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.విజయ్ కుమార్ మాట్లాడుతూ.. సుభాష్ చంద్రబోస్ 'ఇండియన్ నేషనల్ ఆర్మీ' (ఐఎన్ఏ) అనే సంస్థను ఏర్పాటు చేసి, బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం చేశారన్నారు. ఆయన ఉద్దేశ్యం స్వతంత్రత సాధించడం మాత్రమే కాక, భారతదేశ ప్రజల హక్కులను రక్షించడం కూడా అన్నారని పేర్కొన్నారు. దేశం కోసం మీరు రక్తాన్ని ఇవ్వండి.. నేను స్వతంత్రాన్ని తెస్తాను అన్న ప్రసిద్ధ నినాదంతో ఆయన భారతీయుల మధ్య ఆత్మగౌరవం, దేశభక్తిని కలిగించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కిష్టయా, గంబీర్, ఎన్‌సిసి ఇన్‌స్పెక్టర్ సుధాకర్, ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ చంద్రశేఖర్, కవిత, మీరా, విద్యార్థి సేన నాయకులు హరి కృష్ణ, రాహుల్, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

మంబోజిపేట్‌లో సుభాష్ చంద్రబోస్ జయంతి..

లింగంపేట్: మండలంలోని మంబోజిపేట్ తండాలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూప్‌సింగ్ నాయక్ మాట్లాడుతూ.. నేతాజీ తన కలెక్టర్ ఉద్యోగాన్ని వదిలేసి దేశం కోసం ఆర్మీ సైన్యాన్ని ఏర్పాటు చేసి దేశ స్వతంత్రం కోసం పోరాటం చేసి బ్రిటీష్ వారిని ఎదిరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేష్ నాయక్, సర్దార్ నాయక్, గణేష్, మహేష్, రాహుల్, వసంత్, సర్దార్, రాములు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పిట్లం: మండల కేంద్రంలోని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాము, కోట రాజులు, అశోక్‌రాజ్, గాండ్ల సత్యం, మరగల వెంకటరమణ, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మిత్రుని దహన సంస్కారాలకు ఆర్థికసాయం

- రూ.31 వేలు అందజేసిన కామారెడ్డి జిల్లా ల్యాబ్ అసోసియేషన్


ఆర్థికసాయం అందజేస్తున్న ల్యాబ్ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-దోమకొండ

తమతో పాటు విధులు నిర్వహించే తోటి మిత్రుడు ఆకస్మికంగా మృతి చెందడంతో మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసి కామారెడ్డి జిల్లా ల్యాబ్ అసోసియేషన్ సభ్యులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన ల్యాబ్ టెక్నీషియన్ గుండా రాజేష్ ఆకస్మికంగా మృతి చెందగా అతని దహన సంస్కారాల కోసం వారి సహచర మిత్రులు కామారెడ్డి ల్యాబ్ అసోసియేషన్ తరపున జిల్లా అధ్యక్షులు కందాడి సాయిరెడ్డి, ఉపాధ్యక్షులు ఆకుతోట శ్రీధర్, ప్రధాన కార్యదర్శి బల్ల సంతోష్, సభ్యులు వారి కుటుంబ సభ్యులకు రూ.31వేలు అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. తమ కుమారుని మరణం జీర్ణించుకోలేకపోతున్నామని, తమకు ఆర్థిక సహాయం చేసిన కామారెడ్డి ల్యాబ్ సభ్యులందరికి జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు.


నాగిరెడ్డిపేట్: మాట్లాడుతున్న ఎంపీడీవో


వర్నిలో..


నిజాంసాగర్‌లో..

పలు గ్రామాల్లో సభలు..

నవతెలంగాణ-విలేకరుల బృందం

నాగిరెడ్డిపేట్: మండలంలోని పోచారం, చీనూర్ గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా పలు పథకాల వినతులను స్వీకరించారు. ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకుని సర్వే నిర్వహించిన వారి వివరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ చారి, పోచారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వేముల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, చీనూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సరేందర్ గ్రామసలు తదితరులు పాల్గొన్నారు.

నీలా, కూనేపల్లి గ్రామాల్లో..

రెంజల్ : మండల కేంద్రంలోని నీలా, కూనేపల్లి గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించగా.. ప్రజలు పలు పథకాలపై అధికారులను నిలదీశారు. నీలా గ్రామంలో సుమారు 1600 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోగా.. వాటిని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణ్ కుమార్, గ్రామ ప్రత్యేక అధికారి మునినాయక్, ఏఈఓ సాయిలు, గ్రామ కార్యదర్శి సిహెచ్.సాయి, క్షేత్ర సహాయకులు నారాయణ, కారోబార్ రమేష్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.

కూనెపల్లిలో..

మండలంలోని కూనేపల్లి గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తులను చేసుకోవాలని ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ పేర్కొన్నారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాలపై అధికారులు ప్రజలకు వివరించారు. ఇంతవరకు ఈ పథకాలపై దరఖాస్తు చేసుకోలేనివారు ఉన్నట్లయితే వారు దరఖాస్తు చేసుకుంటే ఆన్‌లైన్‌లో పేర్ల నమోదు చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ శ్రీనివాస్, ఎంపిఓ రఫీ హైమద్, మన్సూర్, ఏఈఓ గంగాసాగర్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ గౌతం, గ్రామ కార్యదర్శి శివకృష్ణ, క్షేత్ర సహాయకులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మేడిపల్లి గ్రామసభ..

వర్ని : చందూర్ మండలంలోని మేడిపల్లి గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, రైతు భరోసా పథకాలకు సంబంధించి ఎంపికైన లబ్ధిదారుల పేర్లను అధికారులు చదివి వినిపించారు. అర్హులు ఉండి పేర్లు రాని వారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు.

మాచారెడ్డి : అర్హులైన పేదలకు పథకాలు అమలు చేయనున్నట్టు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మాచారెడ్డి మండలంలోని అక్కాపూర్, కొత్తపల్లి గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు.

నిజాంసాగర్ : రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజాపాలనతో ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేశారని నిజాంసాగర్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మల్లికార్జున్ అన్నారు. గురువారం మండలంలోని సుల్తాన్‌నగర్ గ్రామ పంచాయతీలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చెరవేయడంతో పాటు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకం అందించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న కుట్ర పూరిత మోసాలను ప్రజలు నమ్మ వద్దన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బిక్షపతి, ఐకెపి ఏపీఎం రాంనారాయణగౌడ్, ఈజీఎస్ ఏపీవో శివకుమార్, వ్యవసాయ శాఖ ఏఈఓ స్వర్ణలత, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను పేదలకు అందజేయడమే లక్ష్యం..

జుక్కల్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని జుక్కల్ ఎంపిడిఓ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని లొంగన్, హంగర్గా గ్రామాల్లో నిర్వహించిన సభల్లో ఆయన పాల్గొన్నారు పలు సంక్షేమ పథకాలను ఎంపికైన వారిన జాబితాను గ్రామసభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, హంగర్గ జిపి సెక్రెటరీ అశోక్‌గౌడ్, లొంగన్ జిపి సెక్రెటరీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు పథకాలు..

కామారెడ్డి : అర్హులైన పేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) విక్టర్ అన్నారు. గురువారం కామారెడ్డి మండలం నర్సన్నపల్లి, తాడ్వాయి మండలం సంతాయిపేట్ గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎడపల్లి : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభను నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు గౌడ్ లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శంకర్ నాయక్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని నెహ్రూనగర్, ధర్మారం, పోచారం, ఎడపల్లి గ్రామాలలో గ్రామ సభలను సంబంధిత అధికారులు నిర్వహించారు. సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎడపల్లి తహసిల్దార్ ధన్వాల్ తెలిపారు. మండలంలోని ఎంఎస్‌సి ఫారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభను నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రామేశ్వరరావు, మాజీ సర్పంచ్ కొక్కు విజయ్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


రెంజల్‌లో..


జుక్కల్‌లో..


ఎడపల్లిలో..

పోసానిపేట ఆలయాభివృద్ధి కమిటీ ఎన్నిక


ఎన్నికైన ఆలయాభివృద్ధి కమిటీ

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని పోసానిపేటలో వెలసిన శ్రీ రాజరాజేశ్వర దేవస్థాన నూతన కార్యవర్గాన్ని గురువారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా నారెడ్డి మహిపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా బండి పోచయ్య, ఉపాధ్యక్షులుగా చిందం కృష్ణ, గాండ్ల రవి, సెక్రెటరీగా పోతుల పెద్ద భాస్కర్ రెడ్డి, కోశాధికారిగా చిదుర నరేష్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వీడిసి అధ్యక్షులు శనిగారపు సాయిలు, ఉపాధ్యక్షులు ప్రవీణ్, కార్యదర్శి రాజు, కోశాధికారి నర్సింలు, భాస్కర్‌రెడ్డి, నరేందర్, సాకలి తిరుపతి, రాజేందర్, బాపురెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కేఎఫ్ బీరులో చెత్త

నవతెలంగాణ-మాక్లూర్



కేఎఫ్ బీరులో చెత్త చెత్త కనిపించడంతో మద్యం ప్రియులు కంగుతిన్నారు. మండల కేంద్రంలోని రేణుకా వైన్స్‌లో గురువారం బీరు తీసుకొని ఓ డాబాలో కూర్చున్న మద్యం ప్రియులకు బీరు సీసాలో నాచు లాంటి చెత్త కనిపించిన సంఘటన చోటుచేసుకుంది. అనంతరం వైన్స్ కు వెళ్లి మరో బీరు తీసుకున్నారు.

నిర్లక్ష్యపు సమాధానం చెప్పిన డీఎం...

స్థానికంగా ఉన్న బేవరేజ్ డిపో మేనేజర్‌కు చరవాణి ద్వారా సమాచారం ఇచ్చిన వారికి నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారు. ఇక్కడ బీరు తయారు కాదని, అది కంపెనీ వారు చేసిన తప్పని సమాధానం ఇచ్చారు. డిపోలో ఎలాంటి మద్యం వస్తుందో చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉంటుందని, ఆయన చూసి వైన్సులకు సరఫరా చేయాలని మద్యంప్రియులు అంటున్నారు.

గుగ్గిళ్ల అశోక్‌ను అభినందించిన కలెక్టర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



ముంబై మహానగరంలో టాటా సంస్థ నిర్వహించిన ముంబై అంతర్జాతీయ మారథాన్ పోటీల్లో పాల్గొని నాల్గవ స్థానంలో నిలచి ప్రతిభ కనబరిచిన రవాణా శాఖ ఉద్యోగి గుగ్గిళ్ల అశోక్ ను కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అభినందించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారుల సమక్షంలో అభినందించారు. గుగ్గిలం అశోక్ కు పదుల సంఖ్యలో అంతర్జాతీయ మారథాన్‌లో, అథ్లెటిక్స్ పోటీలలో కూడా మంచి ప్రదర్శన కనబరిచారని జిల్లా రవాణా శాఖ అధికారి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో పాల్గొన అసిస్టెంట్ ఎంవిఐ లు శంకర్, కృష్ణ తేజ, ఇర్షాద్, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పేపర్ సిరీస్‌ల పంపిణీ

నవతెలంగాణ- నవీపేట్

ఎఐఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా స్థానిక ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్ ఆల్ ఇన్ వన్ క్వశ్చన్ బ్యాంక్ సిరీస్ లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో బాగా చదువుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ జిల్లా అధ్యక్షులు ఫయాజ్, టౌన్ ప్రెసిడెంట్ షకీల్ పజిల్ అహ్మద్, డిప్యూటీ మేయర్ ఇద్రిస్ ఖాన్, మండల అధ్యక్షులు అర్షద్ ఖురేషి, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని రైతు దుర్మరణం

● **అర్సపల్లి బైపాస్‌లో రోడ్డు ప్రమాదం**

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని ఆర్సపల్లి వద్ద గల బైపాస్ రోడ్డులో జరిగిన ప్రమాదంలో రైతు దుర్మణం చెందాడు. ఈ సంఘటన గురువారం చోటుచేసుకుంది. ఆర్సపల్లి గ్రామానికి చెందిన తరికంటి యాదయ్య (78) అర్సపల్లి శివారులోని ఆయన పొలంలో పని ముగించుకుని టీవీఎస్ ఎక్సెల్ బండి పైన ఇంటికి వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. అర్సపల్లి రైల్వే గేటు దాటిన తర్వాత ఉన్న మలుపు వద్ద టివిఎస్ ఎక్సెల్‌ను లారీ డికొట్టింది. ఈ ప్రమాధంలో తరికంటి యాదయ్య తలకు బలమైన గాయమై అక్కడికక్కడే చనిపోయినాడు. ఆయన భార్య ఎల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆరవ టౌన్ ఎస్ఐ వేంకట్రావ్ తెలిపారు.

విద్యార్థులు దేశభక్తిని, క్రమశిక్షణను అలవర్చుకోవాలి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/నిజామాబాద్ సిటీ

విద్యార్థులు దేశభక్తిని, క్రమ శిక్షణను అలవర్చుకోవాలని ఉప్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న అన్నారు. గురువారం మండలంలోని ఉప్లూర్ ఉన్నత పాఠశాలలో నేతాజీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు రాజన్న మాట్లాడుతూ.. నేతాజీ మన దేశానికి చేసిన సేవలు, త్యాగం, దేశభక్తి గురించి కొనియాడారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్, ఉపాధ్యాయులు సిరిమల్ల దేవన్న, సల్లూరి కిషన్‌గౌడ్, రవీందర్, మహికాంత్, గోపాల్, పద్మ, మాసం శ్రీనివాస్ గౌడ్, సుమలత, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ :ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ మాట్లాడుతూ.. ఆంగ్లేయుల పాలన నుంచి భారతదేశ దాస్య శంకలాలను తెంచడానికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ తన ప్రాణాలను పనంగా పెట్టాడన్నారు. వివిధ ప్రాంతాల్లో వివిధ రూపాల్లో నేతాజీ జన్మదినోత్సవం జరపడం గర్వకారణమని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

కల్లాల భూములకు రైతు భరోసా ఇవ్వాలి

● **ఉప్లూర్ రైతుల విన్నపం**

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రైతులు తమ పంటలను ఆరబోసుకునేందుకు వినియోగించే కల్లాల భూములకు కూడా రైతు భరోసా ఇవ్వాలని మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన రైతులు గురువారం ఒక ప్రకటనలో వ్యవసాయ శాఖ అధికారులకు విన్నవించారు. గ్రామంలో వ్యవసాయ కళ్లలాకోసం వినియోగించే అన్ని భూములను రైతు భరోసా నుంచి తొలగిస్తున్నట్టు గ్రామ సభలో అధికారులు వెల్లడించిన నేపథ్యంలో రైతులు పేర్కొన్నారు. పంటలను ఆరబోసుకునేందుకు వినియోగించే కల్లాలను రైతు భరోసా నుంచి తొలగించొద్దని, అట్టి భూములను కూడా రైతులు వ్యవసాయ ఉత్పత్తుల కోసం వినియోగిస్తారు కాబట్టి వీటికి కూడా రైతు భరోసా అందివ్వాలని సూచించారు. ఊరు చుట్టుపక్కల ఉన్నటువంటి ప్లాట్లు, కల్లాలు ఏవైతే ఉన్నాయో అట్టి భూములన్ని వ్యవసాయ అనుసంధానంగా పండినటువంటి పంటలు ఆరబెట్టుకోవడానికి రైతులు ఉపయోగించుకుంటున్నారని అధికారుల దష్టికి తీసుకువెళ్లారని తెలిపారు. .వాటిని రైతు భరోసా నుంచి తప్పించకుండా అధికారులు పెద్ద మనస్సుతో ఆలోచించి రైతులకు న్యాయం చేయాలని సూచించారు. ఈ విషయమై వ్యవసాయ విస్తీర్ణ అధికారి రమేష్ స్పందిస్తూ గ్రామ రైతుల విన్నపాన్నిపై అధికారులకు సమాచారం అందించడం జరుగుతుందని రైతులకు తెలిపారు.

అనసూయక్క జీవితం ఆదర్శనీయం

● **సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్**

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న వనమాలకృష్ణ

కామ్రేడ్ అనసూయక్క జీవితం ఆదర్శనీయమని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు అన్నారు. సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ సభ్యురాలు కామ్రేడ్ అనసూయక్క సంతాప సభను పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్, కోటగల్లిలో గురువారం నిర్వహించారు. అనసూయక్క చిత్రపటానికి పూలమాలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. సంతాప సభకు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ అధ్యక్షత వహించగా, ముఖ్యవక్తగా విచ్చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి వనమాలకృష్ణ మాట్లాడుతూ... అనసూయక్క సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ జిల్లా కార్యదర్శి కర్నాటి యాదగిరి జీవిత సహచరిగా, పార్టీ కార్యకర్తగా నిబద్ధతతో జీవించారన్నారు. పెళ్లయిన కొద్దిరోజులకే యాదగిరి పార్టీకోసం ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలేశారని, ఎమర్జెన్సీ సమయంలో యాదగిరన్న రహస్య జీవితంలోకి వెళ్ళారని, అయినా అప్పటికే ఇద్దరు ఆడపిల్లలు పుట్టి, గర్భిణిగా ఉన్న అనసూయక్క కష్టాలు రెట్టింపైనా ఓర్చుకుందన్నారు. చనిపోయిన తర్వాత కూడా తన కళ్ళను లయన్స్ క్లబ్ కు, వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం తన శరీరాన్ని దానం చేసి ఆదర్శమయ్యారన్నారు. ప్రజా గాయకుడు సిర్ప లింగన్న తన పాటలతో నివాళి అర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, సీపీఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య, సుధాకర్, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్, భాస్కర్, రామ్మోహన్ రావు, ఏ.రవీందర్, సాయన్న, సురేష్, కిషన్, మురళి, కే.గణేష్, వి.గోదావరి, సుధారాణి, కే.సంధ్యారాణి, భాస్కరస్వామి, నారాయణ, సాయిబాబా, మోహన్, గంగారాం, అనసూయక్క కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

గ్రామసభలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల బాహాబాహి

నవతెలంగాణ-బాల్కొండ



బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులను అదుపు చేస్తున్న పోలీసులు

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26న అమలు చేయనున్న నాలుగు పథకాలకు గ్రామ పంచాయతీల వద్ద లబ్ధిదారుల ఎంపిక కోసం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య బాహాబాహి కొనసాగింది. ఇరు పార్టీల నాయకుల మధ్య వివాదం తలెత్తడంతో బాల్కొండ ఎస్ఐ బి.నరేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వారిని అదుపు చేశారు. మండల పరిధిలోని బాల్కొండ, నాగపూర్ గ్రామాల్లో గురువారం గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో అధికారులు ఈ పథకాల అర్హుల వివరాలు ప్రకటించారు. వివరాలు విన్న తర్వాత గ్రామాల ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు కేవలం కొంతమందికి మాత్రమే అందజేసి, చాలా మంది అసలైన అర్హులను పక్కనబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు సర్వేను సరైన విధంగా నిర్వహించలేదని, గ్రామంలో చాలా మంది ఇళ్లులేక అవస్థలు పడుతున్నారని ప్రజలు నిలదీశారు. మండల పరిధిలో వేలల్లో దరఖాస్తులు వచ్చాయని, ఎంతమంది అర్హులకు పథకాలు అమలు చేస్తారని బీఆర్ఎస్ నాయకులు అధికారులను ప్రశ్నించారు. గ్రామ సభల్లో తహశీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పథకాలకు అర్హత ఉండి అర్హులుగా ఎంపిక కానీ వారు నిరాశ చెందవద్దని, మరోసారి మండల ప్రజా పరిషత్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తామని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిని లావణ్య, ఎంపీఓ గంగ మోహన్, ఏ ఈ ఓ రేష్మ, నిహారిక, ఏపీవో ఇందిరా, మండల అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

నవతెలంగాణ-భీంగల్‌రూరల్

మండలంలోని జాగిర్యాల్, కుప్కల్, పురాణిపేట, సుదర్శన్ నగర్ తండా, రహత్ నగర్, కొత్త తండా, బాబాపూర్, బాబా నగర్‌లో గురవారం ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు చేకూరేలా చూస్తామని ఎంపిడిఓ గంగుల సంతోష్ కుమార్ అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల జాబితా, రేషన్ కార్డుల లబ్దిదారుల జాబితాను గ్రామ సభలో చదివి వినిపించారు. జాబితాలో పేరు రాని వారు ఉన్నట్లయితే వారికి ప్రత్యేక కౌంటర్ ద్వారా దరఖాస్తులు కూడా స్వీకరించినట్టు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ షబీర్, ఎంపీఓ జావేద్ అలి, డీటీలు శ్రీనివాస్, అశ్విన్ సూపరడెంట్ భీమ్‌రావు, వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు

● **శ్రీ పవన్ స్కూల్లో జాతీయ రహదారి భద్రతపై అవగాహన**

నవతెలంగాణ-మెండోర



రోడ్డ భద్రత నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవం ఉత్సవాల సందర్భంగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారు గురువారం మెండోర మండలంలోని బుస్సాపూర్‌లో గల శ్రీ పవన్ స్కూల్‌లో విద్యార్థులకు జాతీయ రహదారి భద్రత గురించి అవగాహన కల్పించారు. రోడ్ సేఫ్టీ నియమాలు వివరించారు. ఈసందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన, స్పీచ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నేషనల్ హైవే అథారిటీ పీఆర్ఓ స్వామి, హైవే మెయింటెనెన్స్ ఇంజనీర్ నసీమ్, సదానంద్, వారి సిబ్బంది, శ్రీ పవన్ స్కూల్ కరస్పాండెంట్ ఎ. దయానంద్, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

స్నేహ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జడ్జిలు, తదితరులు

స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్నేహ సోసైటి ఫర్ రూరల్ రీకన్ స్ట్రక్షన్స్ క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు గురువారం ఆవిష్క రించారు. కార్యక్రమంలో స్నేహ సోసైటి ఫర్ రూరల్ రీ కన్‌స్ట్రక్షన్ కార్యదర్శి సిద్దయ్య, జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి, ప్రిన్సిపల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి దివ్యాంగ బాలలు పాల్గొన్నారు. అనంతరం నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునిత కుంచాల, స్నేహ శెట్టి ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి క్యాలెండర్‌ను విడుదల చేశారు. కార్యక్రమముల జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పి.పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

పిడిఎస్‌యు రాష్ట్ర కార్యవర్గాల విలీన సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఈ నెల జనవరి 28 న ఖమ్మం లో జరిగే రెండు పిడిఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గ విలీన సభను జయప్రదం చేయాలని నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.గౌతం కుమార్, జన్నారపు రాజేశ్వర్ విద్యార్థి లోకాన్ని కోరారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలోని ద్వారక నగర్ లో నిజామాబాద్ గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ పిడిఎస్యూ ఉస్మానియా యూనివర్సిటీలో పురుడుపోసుకుని విద్యార్థుల పక్షాన పోరాడుతుందన్నారు. ప్రగతిశీల విద్యార్థుల ఐక్యత నేడు అనివార్యంగా ముందుకొస్తున్న సందర్భంలో రెండు విప్లవ విద్యార్థి స్రవంతులు ఐక్యమవుతున్నాయన్నారు. దేశంలో ఉన్న మరిన్ని విప్లవ విద్యార్థి సంఘాలతో భవిష్యత్తులో ఐక్యమవ్వడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు. దీని ద్వారా మరింత బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తుందని, సమరశీల పోరాటాలను చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్,జిల్లా కోశాధికారి దేవిక, నాయకులు నిఖిల్, మనోజ్, సాయి కిరణ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే



సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల మైదానంలో ప్రిన్సిపాల్ సొంతంగా రూ.40వేలు వెచ్చించి, మొరం వేయించి చదును చేయించి మొక్కలు పెంచడం పట్ల ఎమ్మెల్యే ప్రిన్సిపాల్‌ను అభినందించారు. అంతకు ముందు కళాశాలలో ఉన్న మైదానం బురద గుంటలా ఉండేదని, కనీసం ప్రార్థన చేయడానికి విద్యార్థినులు నిలబడే పరిస్థితి లేదని ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాలలో మొక్కల పెంపకం ఎమ్మెల్యేను ఆకట్టుకుంది. విద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాల విషయమై ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ ఎమ్మెల్యేకు విన్నవించారు. కళాశాల స్టేజ్‌పైన షెడ్ నిర్మిస్తే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని ప్రిన్సిపాల్ కోరారు. మైదానంలో మరింత మొరం వేయాల్సిన అవసరముందని ప్రిన్సిపాల్ ఎమ్మెల్యేకు వివరించారు. విద్యార్థులకు ఎండ, వానతో స్టడి అవర్ నిర్వహించడం ఇబ్బందిగా ఉందని తెల్పడంతో వెంటనే షెడ్ నిర్మాణానికి అంచనాలు రూపొందించి పంపించాలని, షెడ్ నిర్మాణానికి తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకు ముందుగా ప్రిన్సిపాల్ పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

గురుకులాల్లో చేరండి.. విజేతలుగా నిలవండి

● **ప్రిన్సిపాల్ నందాల గంగా కిషోర్**



నవతెలంగాణ-మద్నూర్

ప్రభుత్వ గురుకులాల్లో చేరి.. విద్యావంతులై విజేతలుగా నిలవాలని ప్రిన్సిపాల్ నందాల గంగా కిషోర్ తెలిపారు. మద్నూర్ తెలంగాణ గురుకుల బాలుర విద్యాలయం, జూనియర్ కళాశాల ఉపాధ్యాయ బృందం మద్నూర్ మండలంలోని 49 ప్రభుత్వ, గురుకులాలు, కేజీబీవి, ప్రైవేట్, మోడల్ స్కూల్స్ 5వ తరగతి బాలబాలికలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2025పై అవగాహన కల్పించారు. తప్పక అన్ని గురుకులాల్లో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, జనరల్ గురుకులాల విద్యకై 5వ తరగతి ప్రవేశాలు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతి వరకు, టీజీఎస్‌డబ్లు ఈఐఎస్ గౌలిదొడ్డి, అలుగునూరు సీఓఈలలో 9వ తరగతి ప్రవేశాలు, టిజిటిడబ్ల్యూఆర్ ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలలో 8వ తరగతి ప్రవేశాలు, టీజీఎస్‌డబ్ల్యూఆర్ ఈఐఎస్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్‌గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారుడు https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే సమర్పించాలని పేర్కొన్నారు. 01.02.2025 పరీక్ష తేదీ 23.02.2025 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంస్కృతోపన్యాసకులు, పద్యకవి బి.వెంకట్, సహాయ ప్రిన్సిపాల్ సుమన్, ఉపాధ్యాయులు సంతోష్, వేణుగోపాల్, గణేశ్, నరహరి, సమీనా, రాములు, శైలజ, దత్తాత్రేయ, గంగాప్రసాద్, రాజు, అశోక్, ప్రవీణ్, శంకర్, ఎ.సంజీవ్, హన్మాండ్లు, గోవింద్, శేఖర్, జె.సంజీవ్, నాగయ్య నాగేందర్, నరేశ్, బస్వరాజ్, వినయ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

టోల్‌ప్లాజావద్ద

ట్రామాకేర్ సెంటర్ లేక ప్రాణాలు కోల్పోతున్నారు

● **ఇందూర్ వినియోగదారుల హక్కుల పరిరక్షణ సమితి**

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా రవాణశాఖ అధికారి, ఎంవీఐ

"రహదారి భద్రత - వినియోగదారుల హక్కుల పరిరక్షణ" అంశంపై ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో గురువారం వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి నేతత్వంలో ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్ష, కార్యదర్శులు పెందోట అనిల్ కుమార్, సందు ప్రవీణ్, ఉపాధ్యక్షులు వి. యస్. వర్మ, రాజుల రామనాధం, సంయుక్త కార్యదర్శులు మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు పొడపెల్లి అనిల్ ఇందల్ వాయి టోల్ ప్లాజాను సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. టోల్ ప్లాజా వద్ద ప్రతీ వాహనదారుల నుండి తప్పనిసరిగా టోల్ ఛార్జీలు వసూలు చేస్తున్న నిర్వాహకులు, నిబంధనల ప్రకారం టోల్ ప్లాజా వద్ద "ట్రామా సెంటర్" లేదని అన్నారు. వాహనదారులకు ప్రమాదం జరిగిన వెంటనే ఒక గంట లోపు చికిత్స అందించాల్సిన "గోల్డెన్ అవర్"లో ట్రామా సెంటర్‌కు వెళ్లలేని పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఇందల్ వాయికి 27కి.మీ. ఉన్న నిజామాబాద్ ప్రభుత్వ హాస్పిటల్‌లో ట్రామా సెంటర్ లేకపోవడం, మరోవైపు డిచ్‌పల్లి ప్రభుత్వ హాస్పిటల్, కామారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ట్రామా సెంటర్లు లేక పోవడంతో ప్రమాదాలు జరిగిన వాహనదారులు గోల్డెన్ అవర్‌లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వినియోగదారుల ప్రతినిధులు నిజామాబాద్‌లోని జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్‌తో కలిసి రహదారి భద్రత - వినియోగదారుల చైతన్యం పోస్టర్‌ను ఆవిష్కరించారు.

సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

● **ఐఎఫ్‌టీయూ శ్రామిక స్పందన**

నవతెలంగాణ-ఆర్మూర్

ఆఖరి యుద్ధం పేరుతో దేశంలో నరమేధం సష్టిస్తూ అమాయకులను హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని ఐఎఫ్‌టీయూ శ్రామిక స్పందన రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ అన్నారు. పట్టణంలో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో జీడీపీ 6శాతం మాత్రమే ఉందని, దీనిని పెంచడానికి ఆలోచించాల్సింది పోయి ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం కోసం పోరాడుతున్న నక్సలైట్లను చంపడం దుర్మార్గమైన చర్యని అన్నారు. దేశంలో రోజురోజుకు ఆకలి, దరిద్రం, మతోన్మాదం పెరిగిపోతుందని, దీనిని ప్రశ్నించినందుకే ఈ ఎన్కౌంటర్లు అమిత్ షా, మోడీ ప్రభుత్వాలు చేస్తున్నాయని అన్నారు. దోపిడీ, పీడన, అసమానతలు ఉన్నంతవరకు నక్సలైట్ల పోరాటాలు సజీవంగా ఉంటాయని అన్నారు. ఎమర్జెన్సీ పేరట మెరికలు లాంటి పోరాట యోధుల్ని చంపిన కూడా నక్సలైట్ల ఉద్యమం ఆగిందా.. ఒక అడుగు వెనుకకు వేయొచ్చు కానీ రెండు అడుగులు ముందుకు వేయడానికి అనే నగ్నసత్యం గుర్తుంచుకోవాలన్నారు. గత ఏడాది నుంచి నేటి వరకు 261 మంది మావోయిస్టులను ఈ ప్రభుత్వం పొట్టన పెట్టుకుందన్నారు. మోడీ, అమిత్ షా కార్పొరేట్ల శక్తులకు ఖనిజ సంపాదనను బహుళ జాతి కంపినాలకు కట్టబెట్టడం కోసమే ఈ ఎన్‌కౌంటర్లు చేస్తుందని అన్నారు. నేడు పాలక వర్గ పార్టీలో ఉన్న వారు కూడా నక్సలైట్లు ఉండాలని మాట్లాడుతున్నారు, నక్సలైట్ల ఎజెండానే మా ఏజెండాని మాట్లాడి అధికారంలోకి వచ్చిన తర్వాత నక్సలైట్లును చంపడమే ఎజెండాగా పెట్టుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు కొనసాగిస్తే నక్సలైట్ల ఉద్యమాలు కూడా అదే స్థాయిలో ఉంటాయని అన్నారు. ఈ నెలలోనే చత్తీస్‌ఘడ్ - ఒరిస్సాలో జరిగిన బూటకపు ఎన్కౌంటర్‌లో మరణించిన 42 మందిపై సుప్రీం కోర్టు సీట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అన్నారు. ఈ సమావేశంలో భారత రైతుకుల సంఘం నాయకులు బొట్ల రాజు, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాను బేగం, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పట్టణ కేంద్రంలో ఐఎఫ్‌టియు నగర కమిటీ అనుబంధ సంస్థలు ఆటో వర్కర్స్ యూనియన్, హమాలి వర్కర్స్ యూనియన్, రిక్షా పుల్లర్స్ , స్ట్రీట్ వెండర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎం.శివకుమార్ మాట్లాడుతూ.. గతంలో కూరగాయల మార్కెట్లో ట్రాఫిక్ సమస్య ఉండేదని, అలాగే నీళ్ల సమస్య, బాత్రూం సమస్య కూడా ఉండేదని, ఆ సమస్యలు చైర్మన్ వచ్చిన తర్వాత విన్నవించడంతో పరిష్కరించారన్నారు. దోమల బెడద, ఆటో పార్కింగ్ స్థలం, స్పీడ్ బ్రేకర్లను కూడా నిర్మించాలని వారిని కోరామని తెలిపారు. దానికి సానుకూలంగా స్పందించారని అన్నారు. కార్యక్రమంలో హమాలి అధ్యక్షులు, కార్యదర్శి రాజు, ఆటో వర్కర్స్ యూనియన్ ఇమ్రాన్, సురేష్, రిక్షా పుల్లర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వకీల్, రైస్ యూనియన్ నాయకులు గంగాధర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర ఇబ్బందులు తప్పినై

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఆయా గ్రామాల్లో అత్యవసర ఇబ్బందులు తప్పినట్టు ఆయా గ్రామాల ప్రజలు గురువారం తెలిపారు. గతంలో మండల కేంద్రానికి వాహనం లేకపోయేదని, ప్రమాదానికి గురైతే వేచి చూసేదన్నారు. మండల కేంద్రానికి ప్రత్యేకంగా 108 వాహనాన్ని కేటాయించడంతో ప్రమాదాలకు గురైన, అనారోగ్యాల బారినపడి ఉన్న తమకు సంప్రదించిన తక్షణమే వాహనం అందుబాటులోకి వస్తుందని సంబంధిత అధికారులు పేర్కొన్నారు.



స.హ చట్టం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కామారెడ్డి

సమాచార హక్కు చట్టం 2025 నూతన క్యాలెండర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాలో పారదర్శకత, జవాబుదారీ తనమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశమన్నారు. పేద ప్రజలకు సమాచార హక్కు చట్టం 2005 అనేది ఒక వజ్రాయుధం లాంటిదని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం, రాష్ట్ర అధ్యక్షులు ఎం.రాజన్న, జిల్లా అధ్యక్షులు శివపూజ లింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వి.భాస్కర్, జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, ప్రతినిధులు తిరుకుల రవి, కాసర్ల లింగం, తదితరులు పాల్గొన్నారు.



భారత స్వాతంత్ర్య సమరయోధులు

సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

బ్రిటిష్ వలస పాలకుల నుండి భారత దేశ విముక్తి కోసం అహర్నిశలు కృషి చేసిన స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితమే నేటి యువతరానికి దిక్సూచి అని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అన్నారు. జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హల్ లో బోస్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. బ్రిటిష్ పరాయి పాలన వద్దని, భారతదేశాన్ని, భారత ప్రజలే పాలించుకుంటారని ఎలుగెత్తి చాటిన మహనీయుడని అన్నారు. బోస్ త్యాగానికి గుర్తుగా ప్రతి గ్రామ కూడలిలో విగ్రహం ఉండటమే నిదర్శమని జగన్ పేర్కొన్నారు. భారతమాత ముద్దుబిడ్డగా ఎన్నో త్యాగాలు చేసి చిరస్మరణీయుడిగా నిలిచారని అన్నారు. నేటితరం బోస్ ను ఆదర్శంగా తీసుకుని ఎదగాలని జగన్ కోరారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు రాజు,కార్యదర్శి దొన్పల్ సురేష్,కోశాధికారి దీపక్, లైబ్రరీ కార్యదర్శి పిల్లి శ్రీకాంత్ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుభేదార్, న్యాయవాదులు తులసీదాస్ మానిక్ రాజు,ఆశ నారాయణ ఉదయ్ గోవర్ధన్ మెట్టు నరేష్ నాగ సురేష్ రణదీశ్. అరటి నారాయణ అయూబ్ అహ్మద్, ఉదయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో పరాక్రమ్ దివస్ గా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ నగర్లోని నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..భారత స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ పాత్ర మరవలేనిదని ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు అబ్బాయి లింబాద్రి అన్నారు. లయన్స్ జిల్లా అదనపు కార్యదర్శి కరిపె రవీందర్ క్లబ్ కార్యదర్శి రవీంద్రనాథ్ గుప్త, కోశాధికారి పి.రాఘవేందర్, ప్రోగ్రామ్ చైర్మెన్ అంకం రాజేందర్ పాల్గొన్నారు.



కంఠేశ్వర్: సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పలువురు



పిట్లంలో...

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్-యుఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పెద్ది సూరి మాట్లాడుతూ 1879లో జనవరి 23న ఒడిశాలోని కటక్‌లో సుభాష్ చంద్రబోస్ జన్మించారన్నారు. గాంధీజీ స్ఫూర్తితో జాతీయోద్యమంలో చేరి, స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ అహింస విధానాన్ని విభేదించి బోస్ సాగించిన పోరాటం దేశ చరిత్రలో ఒక ఉజ్వల ఘట్టంగా నిలిచిందన్నారు. స్వాతంత్రానికి సాయుధ సంగ్రామమే మార్గమని ప్రకటించి, స్వాతంత్ర భరతావని ఒక్కటే మనకు స్వర్గమని చాటి, ప్రత్యేక సైన్యాన్ని సమకూర్చుకొని ఆంగ్లేయులతో పోరాడిన ధీరుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. మీ రక్తాన్ని ఇవ్వండి స్వాతంత్రాన్ని ఇస్తాను అనే నినాదాలతో భారతదేశ ప్రజలందరిలో దేశభక్తి స్ఫూర్తిని నింపి, మహిళలను కూడా స్వాతంత్రోద్యమంలో భాగం చేసి స్వాతంత్రోద్యమం కోసం జరిపిన పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకంగా ఉందని అన్నారు. నేటి భారత పౌరులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా, విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలని దేశ అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని అన్నారు. కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ నగర కార్యదర్శి పోషమైన మహేష్ నగర ఉపాధ్యక్షులు వేణు, మారుతి, నగర కమిటీ సభ్యులు సాయి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా, సుభాష్ నగర్ హౌసింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ చామకూర ప్రభాకర్ రెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పిచారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రెసిడెంట్ చామకూర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య పోరాటం చేసిన యోధుడని అన్నారు. ఆయన పోరాట పటిమకు నిదర్శనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటు న్నామని అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం నాయకత్వానికి గొప్ప ఉదాహరణ అని, దీని నుండి మనం అనేక పాఠాలు నేర్చుకోవచ్చు న్నారు. ఆయన క్రమశిక్షణ, నిస్వార్థ, స్ఫూర్తిదాయకమైన నాయకుడ న్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో చమకూర రాజేందర్రెడ్డి, వీరేందర్ రెడ్డి, ఎం వెంకటరమణ, నంగునూరు రవిరాజ్, రామగిరి శ్రీనివాస, బైరెడ్డి శ్రీధర్ రెడ్డి, మరాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్ : మండల కేంద్రంతో పాటు మండలంలోని వేంపల్లి, కొత్తపల్లి, వెంచిర్యాల, నల్లూర్, రెంజర్ల, నాగంపేట్ గ్రామాల్లో జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు సిద్ద రమేష్ మాట్లాడుతూ భారతదేశపు అత్యంత ప్రజాదారణ పొందిన స్వాతంత్య సమర యోధుల్లో నేతాజీ ఒకరన్నారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు, కమిటీ సభ్యులు, యువజన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ : తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ దేగాం యదాగౌడ్ ఆదేశానుసారం, నిజామాబాద్ అర్బన్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా సుభాష్‌నగర్‌లోని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహనీయులు, సుభాష్ చంద్రబోస్ చేసిన సేవ భారతదేశంలో ఏ పౌరుడు మర్చిపోవద్దని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా జీవించాలని అన్నారు. కార్యక్రమంలో అంబిక సత్యనారాయణ, బొబ్బ నరసింహారావు, లవంగ రాజు, శంకర్ ముదిరాజ్, ఏల్లంకి పురుషోత్తం, గంగోని రాజేశ్వర్, వేముల నాగేశ్వరరావు, రవి కుమార్ పాటిల్, బాలాజీగౌడ్, లక్ష్మణ్, రషీద, బిందు, సుధాకర్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మహనీయుడు సుభాష్ చంద్రబోస్ నేతాజీనేనని యూత్ క్లబ్ అధ్యక్షుడు పి.సతీష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు, గ్రామ అభివద్ధి కమిటీ అధ్యక్షులు మేకల రాజు, మాజీ వైస్ ఎంపీపీ ముదాం నరసింహులు, మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ అంబీర్ శ్యాంరావు, ఉపాధ్యాయులు మనోహర్‌రావు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పిట్లం : మండల కేంద్రంలోని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం ఆజాద్ హిందూ ఫౌజ్‌ను స్థాపించి దేశాన్ని దాస్య శంఖలాల నుంచి విముక్తి చేయడానికి అవిశ్రాంతంగా పోరాడిన స్వతంత్ర సమరయోధ ధీరులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాము, కోట రాజులు, అశోక్‌రాజ్, గాండ్ల సత్యం, మరగల వెంకటరమణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యుడు విద్యాసాగర్‌రావు మృతి

నవతెలంగాణ-కంఠేశ్వర్



ప్రముఖ చర్మ వైద్యుడు విద్యాసాగర్ రావు గురువారం మృతి చెందారు. అనారోగ్యంతో ఆయన తుదిశ్వాస విడిచారు. విద్యాసాగర్‌రావు సుమారు 100 సార్లకు పైగా రక్తదానం చేశారు. దీంతో అప్పటి ఏపీ గవర్నర్ నరసింహన్ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. జేసీసీ అధ్యక్షుడిగా కూడా ఆయన సేవలందించారు. క్యాన్సర్, ఎయిడ్స్ నివారణ కోసం జిల్లావ్యాప్తంగా అనేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు.

ఆర్థిక ఇబ్బందులు భరించలేక యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-ఆర్మూర్

ఆర్థిక ఇబ్బందులు భరించలేక నల్ల పోచమ్మ గల్లికి చెందిన పాల్చి అభిలాష్ (23) ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి సత్యనారాయణ గురువారం తెలిపారు., కూలి పని చేసుకొని జీవిస్తున్నాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కమ్ముకున్న పొగ మంచు

- ఇబ్బందులు పడ్డ వాహనదారులు



నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం ఉదయం పొగ మంచు కమ్ముకొని ఉండడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు కమ్ముకొని ఉండడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనదారులకు ఒకరికి ఒకరు కనపడక వాహనాలను ఆపి దారి చూసుకొని వెళ్లాల్సి వచ్చింది.

గంజాయి తరలిస్తున్న ఇద్దరిని పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు

నవతెలంగాణ-ఆర్మూర్

విశ్వసనీయ సమాచారం మేరకు మండలంలోని అంకాపూర్ గ్రామ ఎస్సీ కాలనీ నిజాంసాగర్ కెనాల్ బ్రిడ్జి వద్ద ఎండు గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ స్టీవెన్ సన్ గురువారం తెలిపారు. ఎక్సైజ్ పోలీసులు బుధవారం సాయంత్రం రూట్ వాచ్ నిర్వహిస్తుండగా తొర్లికొండ నివాసి నూనె కిరణ్, అంకాపూర్‌లో నివసిస్తున్న నూనె శ్రీకాంత్ లు కలిసి ద్విచక్ర వాహనంపై ఎండు గంజాయిని తరలించారు. ఎక్సైజ్ అధికారులు వాహనాలు తనిఖీ చేయగా ద్విచక్ర వాహనంపై సంచిలో ఎండు గంజాయి లభించిందని తెలిపారు . అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ నుండి గుర్తుతెలియని వ్యక్తుల నుండి కొనుగోలు చేసి చుట్టుపక్కల గ్రామాలలో చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి విక్రయిస్తున్నట్టు తెలిపారు. వీరి వద్ద నుండి 1.600గ్రాముల ఎండు గంజాయి, ఒక బజాజ్ ప్లాటినా బైకు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని ఇద్దరిని కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై చంద్రమౌళి, గంగాధర్ గౌడ్ ,సాయిలు, మోహన్, దేవి, దాస్, వికాస్ గౌడ్, నరేష్ ,శ్రీనివాస్, కవిత తదితరులు పాల్గొన్నారు.



గంజాయి తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని అర్గుల్ గ్రామంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నారెడ్డి గురువారం అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులకు సహకరించిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాషా భాయ్, ద్యాగ లాల్, మేకల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న చిన్నారెడ్డి

గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోటీలు

నవతెలంగాణ-తాడ్వాయి

గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు గురువారం క్రీడా పోటీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కబడ్డీ, కోకో, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించినట్టు ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు గణతంత్ర దినోత్సవంలో బహుమతులు అందజేయనున్నట్టు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

పలువురి కుటుంబ సభ్యుల పరామర్శ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల పలువురి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. 25వ డివిజన్ కార్పొరేటర్ ధర్మపురి గారి మాతృమూర్తి ఇటీవలే మరణించడంతో వారి కుటుంబ సభ్యులను, సీనియర్ నాయకులు రామడుగు బాల్ కిషన్ అన్న బాల్‌రాజ్ ఇటీవలె మరణించడంతో వారి కుటుంబ సభ్యులను, మాక్లూర్ గ్రామంలో హీరమల్ల లక్ష్మీ నారాయణ మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బడా రాంమందిర్ గోశాలలో అగ్నిప్రమాదం

నవతెలంగాణ కంఠేశ్వర్

నగరంలోని బ్రహ్మపురి బడా రాంమందిర్ గోశాలలో గురువారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఆలయం సమీపంలో ఆవుల కోసం నిల్వ ఉంచిన గడ్డివాములో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో గడ్డి పూర్తిగా దగ్ధమైంది. పక్కనే ఉన్న ఆవులకు ఎలాంటి ప్రమాదం కలగకపోవడం ఊరటనిచ్చింది. సమీపంలోని కాలనీవాసులు వెంటనే అప్రమత్తమై మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు.ఆపై ఫైర్‌స్టేషన్కు సమాచారం అందించగా, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

నాణ్యత ప్రమాణాలను విస్మరిస్తే చర్యలు

- సాంఘిక సంక్షేమ కళాశాలను సందర్శించిన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ



విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి పుస్తకాలు అందజేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సాంఘిక సంక్షేమ ఇతర గురుకుల వసతి గృహాలలో విద్యార్థులకు సమకూర్చే భోజనం మెనూ ప్రకారం నాణ్యతను విస్మరించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీమతి యోగితారాణ హెచ్చరించారు. గురువారం జిల్లా ధర్మారం గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, పాఠశాలను రాష్ట్ర విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి యోగితా రాణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల పాఠశాల ఆవరణలో మొత్తం తిరిగి పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అలాగే విద్యార్థులకు బోధన పద్ధతులు, తీరును సమీక్షించారు. పాఠశాల కళాశాలలో మూత్రశాలల, మరుగుదొడ్ల నిర్వహణ, వసతి గృహం నిర్వహణ, విద్యా బోధన ప్రమాణాల, భోజన మెనూ ప్రకారం నిర్వహణ, రిజిస్టర్ల నిర్వహణ, తరగతుల నిర్వహణ తదితర అంశాలపై పరిశీలన సమీక్ష నిర్వహించారు. తాగునీటి వసతి, ప్రత్యేక తరగతుల నిర్వహణ ఉదయం, రాత్రి వేళలో నిర్వహిస్తున్న విద్య బోధన ప్రత్యేక తరగతుల నిర్వహణ, వ్యాయామం నిర్వహించడం తదితర అదనపు కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించారు. కళాశాలస్థాయిలో ప్రయోగశాలల నిర్వహణ, సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ తిరుమలాపూడి రవికుమార్, పాఠశాల స్థాయి జిల్లా విద్య అధికారి అశోక్, మండల ఎంఈఓ, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగితా రానా మధ్యాహ్న భోజనం విద్యార్థులతో కలిసి చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ రవికుమార్, జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌ల సంఘం అధ్యక్షులు శ్రీ చిన్నయ్య, ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీ నర్సయ్యలు పేద విద్యార్థులకు అందజేయడం కోసం నోట్ బుక్కులను విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీమతి యోగతరాణకు అందజేశారు.

కరక్‌వాడిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-గాంధారి



మండలంలోని కరక్‌వాడీ గ్రామంలో రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజచేసి పనులను గురువారం ప్రారంభించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఊమ్మాజీ భాస్కరరావు, మాజీ సర్పంచ్ చందర్ రావు, స్థానిక నాయకులతో కలిసి సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షులు తూర్పు రాజులు, డిసిసి ఉపాధ్యక్షులు బాలరాజ్, డిసిసి కార్యదర్శి లైన్ రమేష్, బూర్గుల్ మాజీ సర్పంచ్ శివాజీ రావు, మండల యూత్ ఉపాధ్యక్షులు వినయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్యామ్, గుడిమెట్ మధు, తిమ్మాపూర్ గ్రామ అధ్యక్షులు రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-తాడ్వాయి



అర్హులకు సంక్షేమ పథకాలు అందుతాయని మాజీ సర్పంచ్ బండారు సంజీవ్ అన్నారు. ఆయన గురువారం నవతెలంగాణతో మాట్లాడుతూ పేదలను ఆదుకొని అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, తదితర సంక్షేమ పథకాలు అర్హులకు పూర్తిస్థాయిలో అందుతాయని అన్నారు. గ్రామాల్లో కొన్ని దశాబ్దాల క్రితం ఇండ్ల నిర్మాణం కోసం నిధులు కేటాయించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. పేదలకు పాడి గేదెలు అందజేసి పేదల కుటుంబాలను ఆదుకున్నదని తెలిపారు. కొందరు గిట్టని వారు దుష్ప్రచారం చేస్తున్నారని అవి నమ్మొదని ప్రజలకు హితవు పలికారు. గత ప్రభుత్వం పేదల గురించి పట్టించుకోలేదని, ప్రస్తుతం గ్రామ సభల్లో సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకుని వారు పూర్తిచేసిన దరఖాస్తులను మండల కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లలో అందజేయాలని తెలిపారు.